ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** రానున్న ఏడాది కాలంలో దేశంలో 10 లక్షల మంది యువజనులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కృత్రిమ మేధస్సులో నైపుణ్యాలు పెంచుతామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**2.** దేశాన్ని వికసిత్ భారత్ గా తీర్చిదిద్దడంలో పోషకాహార లోపం ఒక పెద్ద అడ్డంకి అని వాణిజ్య మంత్రి పియూష గోయల్ చెప్పారు.

**3.** ప్రయోగశాలల్లో జరిగే ఆవిష్కరణలు సామాన్య ప్రజలకు ఏ విధంగా ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయో తెలియచేయాలని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

**4.** ఇండియా ఎనర్జీ వీక్ 2026 ఈ నెల 27 నుండి గోవాలో జరగనుంది.

--------------------

**VAISHNAW - AI IMPACT SUMMIT**

వచ్చే నెలలో భారతదేశంలో **'గ్లోబల్ AI ఇంపాక్ట్ సమ్మిట్'** నిర్వహించనున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ మంత్రి **అశ్విని వైష్ణవ్** ప్రకటించారు. రాజస్థాన్ రీజినల్ AI ఇంపాక్ట్ సమ్మిట్-2026ను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగిస్తూ, గతంలో బ్రిటన్, దక్షిణ కొరియా ఫ్రాన్స్‌లలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు ఈసారి భారతదేశంలో జరుగుతోందని ఆయన తెలిపారు.

**S/B – ASHWINI VAISHNAV**

రాబోయే ఏడాదిలో **పది లక్షల మంది యువకులు,** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు AI నైపుణ్యాలలో శిక్షణ పొందుతారని మంత్రి తెలిపారు. భారతదేశం AI రంగంలో సుమారు **70 బిలియన్ డాలర్ల** భారీ పెట్టుబడులను పెట్టనుందని, 'ఇండియా AI మిషన్'లో భాగంగా అనేక కొత్త ప్రయోగాలు, అప్లికేషన్లు సాంకేతిక అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**NSD**

---------------------------

**GOYAL - MALNUTRITION**

'వికసిత్ భారత్' నిర్మాణానికి, దేశ సామాజిక, ఆర్థిక భవిష్యత్తును పాటిష్టపరచడానికి పోషకాహార లోపాన్ని (Malnutrition) నిర్మూలించడం అత్యవసరమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ నిర్వహించిన పోషకాహార సిఎస్ఆర్ (CSR) కాన్క్లేవ్‌లో ఆయన ప్రసంగించారు. పోషకాహార లోపం అనేది ఒక సంక్లిష్టమైన సవాలని, దీనిని ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. వ్యాపార సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) ద్వారా సామాజిక ప్రభావం చూపేందుకు, ముఖ్యంగా పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని చెప్పారు. దీనిపై పోరాటం ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు వ్యక్తులందరి ఉమ్మడి జాతీయ బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. పోషకాహార లోపం తరచుగా పుట్టుకకు ముందే ప్రారంభమవుతుందని మంత్రి గుర్తుచేశారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు ప్రారంభ దశలో సరైన ఆహారం అందించడం వల్ల వారి దీర్ఘకాలిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**NSD**

---------------------------

**JITENDRA- CSIR MEETING**

శాస్త్రీయ కార్యక్రమాలు ఉపాధి కల్పనకూ సమాజ శ్రేయస్సుకు ఎంతవరకు దోహదపడుతున్నాయో, వాటి వాస్తవ ప్రభావాన్ని అంచనా వేసి ప్రజలకు వివరించాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు తెలిపారు. న్యూఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్

సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రయోగశాలల్లో జరిగే ఆవిష్కరణలు సామాన్య ప్రజలకు ఏ విధంగా ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయో తెలియజేయడంపై దృష్టి సారించాలని డాక్టర్ సింగ్ స్పష్టం చేశారు. శాస్త్రీయ పరిశోధనలు కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా ఉద్యోగాలు, స్టార్టప్‌లు సామాజిక ప్రయోజనాలుగా మారాలని ఆయన నొక్కి చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న 37 CSIR ప్రయోగశాలలు తమ విజయాలను మీడియా, పరిశ్రమలు స్థానిక వర్గాలతో నేరుగా పంచుకోవడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

**NSD**

**-------------------------**

**CAQM DRIVE**

జాతీ రాడధాని ప్రాంతం (NCR)  దాని పరిసర ప్రాంతాల వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (CAQM) నిన్న నోయిడాలోని 142 రోడ్లపై తనిఖీలు నిర్వహించింది. ప్రస్తుత గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (GRAP) నిబంధనల ప్రకారం రోడ్ల శుభ్రత, మెకానికల్ స్వీపింగ్ పనులు  రోడ్ల నిర్వహణ తీరును అంచనా వేయడానికి ఈ తనిఖీలు చేపట్టారు. దుమ్ము నివారణ, బహిరంగంగా వ్యర్థాలను కాల్చకుండా అరికట్టడానికి, GRAP నిబంధనలు  చట్టబద్ధమైన ఆదేశాలు ఖచ్చితంగా అమలు అయ్యేలా 'ఆపరేషన్ క్లీన్ ఎయిర్' (Operation Clean Air) కింద ఇటువంటి తనిఖీలు NCR అంతటా క్రమం తప్పకుండా కొనసాగుతాయని కమిషన్ తెలిపింది.

**NSD**

**-------------------------**

**PRAGATI - SPECIAL STORY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్ (PRAGATI) అనే ప్రధాన వేదిక తన 50వ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించి ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. 2015లో ప్రారంభమైనప్పటి నుంచి, కీలక మౌలిక

సదుపాయాల ప్రాజెక్టులు  ప్రజా ఫిర్యాదులను ప్రధానమంత్రి స్వయంగా సమీక్షించడం ద్వారా, రియల్-టైమ్ పర్యవేక్షణ  సమస్యల పరిష్కారానికి PRAGATI గవర్నెన్స్‌ను పూర్తిగా మార్చింది. కేంద్రం, రాష్ట్రాలు  కేంద్ర మంత్రిత్వ శాఖలను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి సహకార ఫెడరలిజానికి ఇది ప్రతీకగా నిలిచింది. గత దశాబ్దంలో PRAGATI నిర్ణయాల వేగాన్ని పెంచి, కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జాప్యాలకు కారణమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడింది  బాధ్యతాయుత పాలనకు బలమైన సంస్కృతిని నెలకొల్పింది. భారతదేశంలోనే అతి పొడవైనది, ఆసియాలో రెండవ అతి పొడవైన రైలు-రోడ్డు వంతెనగా పేరుగాంచిన బోగీబీల్ వంతెన, దేశంలోని ఈశాన్య ప్రాంతానికి జీవనాడిగా నిలిచి, అస్సాం  అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య అనుసంధానాన్ని సులభతరం చేస్తోంది. 4.9 కిలోమీటర్ల పొడవున్న ఈ ప్రాజెక్ట్‌కు 1997–98లో ఆమోదం లభించగా, 2002 ఏప్రిల్ 21న అప్పటి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే నిర్మాణం ప్రారంభమైన దాదాపు 13 సంవత్సరాల తర్వాత కూడా బోగీబీల్ వంతెన ప్రాజెక్ట్ కేవలం 72 శాతం భౌతిక పురోగతినే సాధించగా, వ్యయం ఐదు రెట్లు పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 మేలో PRAGATI వేదికపై ఈ ప్రాజెక్ట్‌ను సమీక్షించారు. ప్రధానమంత్రి మోదీ జోక్యం తర్వాతే పనుల వేగం పెరిగి, చివరకు 2018 డిసెంబర్ 25న వంతెన పూర్తయింది.

**NSD**

**-------------------------**

**EC-WB**

పశ్చిమ బెంగాల్‌లో, ఓటర్ల జాబితాలో ఉన్న అనుమానాస్పద వివరాలు, ఇతర లోపాలకు సంబంధించిన అన్ని నోటీసులను వెంటనే డౌన్‌లోడ్ చేసి, వచ్చే నాలుగు నుంచి ఐదు రోజుల్లో సంబంధిత ఓటర్లకు తప్పనిసరిగా అందజేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ పనిలో ఏ మాత్రం నిర్లక్ష్యం సహించబోమని కూడా స్పష్టంచేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) కార్యాలయం అన్ని జిల్లా ఎన్నికల అధికారులకు నోటీసులు పంపింది. ఈరోజు  నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్ని లాజికల్ డిస్క్రెపెన్సీ నోటీసులు జారీ చేశారో వివరించే సమగ్ర

నివేదికను రోజు సమర్పించాలని అందులో పేర్కొంది. రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సమయంలో, అసంబద్ధంగా వివరాలు ఉన్న సుమారు కోటీ 36 లక్షల మంది ఓటర్ల పేర్లు తాజా గణాంకాల ప్రకారం సుమారు 95 లక్షలకు తగ్గింది.

**NSD**

**-------------------------**

**INDIA ENERGY WEEK**

ఇండియా ఎనర్జీ వీక్ 2026 ఈ నెల 27 నుండి గోవాలో ప్రారంభం కానుంది. సురక్షితమైన, స్థిరమైన ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వ నాయకులు, పరిశ్రమల కార్యనిర్వాహకులు ఆవిష్కర్తలను ఈ నాలుగు రోజుల కార్యక్రమం ఒకే వేదిక పైకి తీసుకురానుంది. పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఇంధన భద్రతను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం డీకార్బనైజేషన్ (కర్బన ఉద్గారాల తగ్గింపు) కోసం ఆచరణాత్మక మార్గాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. అమెరికా, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఆసియా-పసిఫిక్ ప్రాంతాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (IEA) వెలువరించిన 'వరల్డ్ ఎనర్జీ అవుట్‌లుక్ 2025' ప్రకారం, 2050 నాటికి ప్రపంచవ్యాప్త ఇంధన డిమాండ్‌లో పెరగబోయే వాటాలో భారతదేశం ఒక్కటే 23 శాతానికి పైగా ఉంటుందని అంచనా వేయబడింది.

**NSD**

**-------------------------**

**J&K-VAISHNO DEVI**

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి జిల్లాలో త్రికూట పర్వతాలపై కొలువైన **శ్రీ మాతా వైష్ణో దేవి** పవిత్ర గుహ ఆలయాన్ని 2025 సంవత్సరంలో **70 లక్షల మందికి పైగా** భక్తులు దర్శించుకున్నారు. ఇది ఆ క్షేత్రం పట్ల భక్తులకు ఉన్న అచంచలమైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని మరియు ఏడాది పొడవునా కొనసాగుతున్న భక్తుల రద్దీని ప్రతిబింబిస్తోంది. ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి నివేదిక ప్రకారం.. భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతోంది, ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో భక్తుల తాకిడి మరింత పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని

అధికారులు సమర్థవంతమైన క్రౌడ్ మేనేజ్‌మెంట్ (జనసమూహ నియంత్రణ), మెరుగైన పారిశుధ్యం, వైద్య సౌకర్యాలు మరియు కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో సహా సమగ్ర ఏర్పాట్లు చేశారు.

**NSD**

**------------------------**

**GAURAV** **EP-I**

**06.01.2026**

**CAQM DRIVE**

The Commission for Air Quality Management in NCR and Adjoining Areas (CAQM) conducted an inspection drive on 142 road stretches in Noida. The inspection was done yesterday to assess the status of road cleaning, mechanical sweeping operations and the overall upkeep of road stretches under the statutory framework of the extant Graded Response Action Plan (GRAP). Out of the total 142 stretches inspected, only four showed high visible dust levels, 24 had moderate dust, 66 recorded low dust intensity and 48 had no visible dust. The Commission said that such enforcement drives under Operation Clean Air will continue regularly across the NCR region to ensure strict compliance with statutory directions and GRAP measures for dust mitigation and prevention of open burning.

**<><>DRISHTI/ANAND/1604 HRS**

**GAURAV** **EP-I**

**06.01.2026**

**INDIA ENERGY WEEK**

India Energy Week 2026 will be organised in Goa from 27th of this month. The four days event will bring together government leaders, industry executives and innovators to advance a secure, sustainable and affordable energy future. Petroleum and Natural Gas Ministry said, the event will focus on strengthening energy security, catalysing investment and advancing practical and scalable pathways for decarbonisation. The delegations from the Americas, Europe, the Middle East, Africa and the

Asia-Pacific region are expected to participate in the programme. According to the International Energy Agency's World Energy Outlook 2025, India alone is projected to account for more than 23 per cent of global incremental energy demand by 2050, largest for any country. India has continued to strengthen domestic exploration and infrastructure to enhance long-term energy security. Petrol retail outlets have expanded from around 52 thousand in 2014 to over one lakh in 2025.

**<><>DIPENDRA/1649 HRS**

**GAURAV** **EP-I**

**6.01.2026**

**GOYAL - MALNUTRITION**

Union Minister of Commerce and Industry Piyush Goyal today said that eliminating malnutrition is essential for building a Viksit Bharat and securing the country's long-term social and economic future. Addressing a CSR Conclave on Nutrition organised by the National Dairy Development Board in New Delhi, Mr Goyal said that malnutrition is a complex challenge that requires coordinated action. He said, Corporate Social Responsibility provides a unique opportunity to link business with social impact, particularly in addressing malnutrition. He emphasised that the fight against malnutrition must be pursued as a collective national responsibility, involving government, corporates, communities and individuals.

(**BYTE - Piyush Goyal)**

The Minister underscored the central role of the Ministry of Women and Child Development in addressing the root causes of malnutrition. He said that ensuring proper nutrition during pregnancy and early childhood is crucial, as malnutrition often begins even before birth. Mr Goyal noted that adequate nutrition for pregnant women and children during their formative years significantly improves long-term health outcomes.

**DIPENDRA/1743 HRS**

**GAURAV::RZ** **EP-I**

**06.01.2026**

**REV. EC-WB**

The Election Commission has issued strict instructions to Chief Electoral Officer of West Bengal that all notices related to alleged data inconsistencies or logical discrepancies in the voter list must be

downloaded immediately and delivered to the concerned voters within the next four to five days in the ongoing special intensive revision, SIR, process in the state. A clear message has also been given that no negligence in this work will be tolerated. In response to this directive, the office of the Chief Electoral Officer of the state has sent notes to all district electoral officers. It has been stated that starting today, a detailed report must be submitted daily on how many logical discrepancy notices were served in each assembly constituency. It is worth mentioning that during the special intensive revision of the voter list in the state, about 1.36 crore voters' names initially appeared in the list of data inconsistencies. However, after subsequent verification and corrections, that number has decreased. According to the latest figures, the number of voters under the category of logical discrepancies has come down to around 95 lakh.

<><><><>

**SANDIPON DASGUPTA/ KOLKATA/ MAL/ 1751 HRS.**

**GAURAV::RZ** **EP-I**

**06-01-2026**

**REV. VAISHNAW - AI IMPACT SUMMIT**

Union Minister for IT and Information and Broadcasting Ashwani Vaishnaw has said that Artificial Intelligence, AI, is emerging as a transformative force across sectors such as healthcare, education, agriculture, manufacturing, governance, and infrastructure. Mr. Vaishnav was virtually addressing an Artificial Intelligence Conference held in the Jaipur. He said that AI is not just a technology of the future but a powerful tool that is already reshaping human life and work patterns. Mr. Vaishnaw has announced that the Global AI Impact Summit will be held in India next month. He said, the AI Impact Summit, which was previously held in the UK, South Korea, and France, is now being held in India this time. He added that as part of the preparations of Global AI Summit, regional AI summits are being held in all states of the country. Mr Vaishnaw informed that recently, several such summits were held in Meghalaya and Odisha, and today at Jaipur in Rajasthan. The Minister said that, within the next year, ten lakh young people and small entrepreneurs will receive AI skills. Mr Vaishnaw highlighted that India is witnessing an investment of approximately 70 billion dollars in AI, which is a very significant investment. This IndiaAI Mission involves several new experiments, new

applications, and new technology development projects.

**(Byte - Ashwini Vaishnaw)**

The Minister emphasized that the Government is committed to responsible, inclusive, and ethical use of AI. He said India's approach focuses on using technology for social good, ensuring that digital innovation benefits the common citizen, especially those in rural and underserved areas.

**DR JITENDRA DWIVEDI/ JAIPUR/ MAIL/DIPENDRA/ANAND/ 1803 HRS.**

**GAURAV** **EP-I**

**6.01.2026**

**PRAGATI - SPECIAL STORY**

Prime Minister's flagship platform for Pro-Active Governance and Timely Implementation, PRAGATI, has marked a significant milestone with the successful conduct of its 50th meeting. Since its launch by Prime Minister Narendra Modi in 2015, PRAGATI has transformed governance by enabling real-time monitoring and resolution of key infrastructure projects and public grievances through direct Prime Ministerial review. The platform exemplifies cooperative federalism, bringing together the Centre, States, and Union Ministries on a single digital interface. Over a decade, PRAGATI has helped accelerate decision-making, resolution of issues causing delay in key infrastructure projects, and instilled a strong culture of accountability. Today, in this special series, we take a look on Bogibeel Rail-cum-Road Bridge over the river Brahmaputra. A report:

**(VC HIN DIPENDRA/ENG SUPARNA)**

***India's longest and Asia's second longest rail-cum-road bridge, Bogibeel bridge is the lifeline of the north eastern part of the country and facilitating connectivity between Assam and Arunachal Pradesh. The 4.9 kilometre long bridge has boosted connectivity for around 50 lakh people residing in Upper Assam and Arunachal Pradesh. The project was sanctioned in 1997-98, while the work commenced on 21st April, 2002 under the Atal Bihari Vajpayee-led government. Even after nearly 13 years since commencement of construction, the Bogibeel Bridge project had achieved only 72 per cent physical progress while the cost***

***escalated by five times. The Prime Minister Narendra Modi reviewed this project in PRAGATI in May 2015. Recognising its critical role in regional connectivity and national security, the Prime Minister directed that the project should be taken up in mission mode. It was only after Prime Minister Modi's intervention, the pace of work accelerated leading to completion of the bridge on 25th December, 2018. Cabinet Secretary T V Somanathan said that PRAGATI has helped commissioning of critical projects like Bogibeel Rail cum Road Bridge over river Brahmaputra.***

**(Byte - T V Somanathan)**

***The Bogibeel Rail-cum-Road Bridge plays a critical role in strengthening national security and strategic preparedness in the eastern region by facilitating swift movement of defence forces and their equipment. The bridge has also ensured swift, uninterrupted, and all-weather connectivity across the Brahmaputra. With Dipendra Kumar, Suparna Saikia, Akashvani News Delhi.***

**<><>DIPENDRA/ANAND/1533**

**GAURAV** **EP I**
**6.1.26**

**JITENDRA- CSIR MEETING**

Science and Technology Minister Dr Jitendra Singh today said that scientific programmes must increasingly be assessed and communicated in terms of their real-world impact, including contribution to employment generation and societal well-being. The Minister said this while chairing a high-level review meeting of the Council of Scientific and Industrial Research, CSIR in New Delhi. During the meeting, Dr Singh highlighted that focus should be on conveying how laboratory-led innovations are translating into tangible benefits on the ground. The Minister also stressed that scientific research must translate into jobs, startups and societal benefit. Dr Singh also called upon all the 37 laboratories of CSIR across the country to play a proactive role in showcasing their achievements by

engaging directly with media, stakeholders, industry, and local communities.

**<><>RISHU/SUPARNA/1833**

**GAURAV::RZ** **EP-I**

**06.01.2026**

**J&K-VAISHNO DEVI**

In Jammu and Kashmir, over 70 lakh pilgrims paid obeisance at the holy cave shrine of Shri Mata Vaishno Devi atop Trikuta Hills in Reasi district during 2025, reflecting the shrine’s enduring spiritual appeal and sustained footfall throughout the year. Akashvani Jammu Correspondent reports that the heavy rush of devotees continues unabated, particularly during peak periods. Comprehensive arrangements are in place, including effective crowd management, enhanced sanitation, medical facilities, and robust security measures.

<><><><>

**N. GULSHAN RAINA/ JAMMU/ MAIL/ 1646 HRS.**